# జనవాహిని




ప్రచురణ :తెలంగాణ, సంపుటి-08 సంచిక :84 ఆదివారం 21 , జనవరి, 2024 పేజీలు : 8 వెల : 2/-


## కరెంటు బిల్లులు కట్టొద్దు




- ప్రజలారా.. ఆ బిల్లులను సోనియాకు పంపుదాం
- హైదరాబాద్‌లో అందరికీ ఉచిత విద్యుత్తు ఇవ్వాలి
- కిరాయిదారులకూ గృహజ్యోతి అమలు చేయాలి
- ఎన్నికల అనంతరం బీజేపీ, కాంగ్రెస్ కలుస్తాయ్
- రేవంత్‌రెడ్డి మరో ఏక్‌నాథ్ షిండే అవుతారు
- రేవంత్, అదానీ ఒప్పందాలను బయటపెట్టాలి
- హైదరాబాద్, సికింద్రాబాద్ సమీక్షలో కేటీఆర్

హైదరాబాద్, జనవరి 20 జనవరి నెల కరెంటు బిల్లులను ప్రజలెవరూ కట్టవద్దని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఉచిత విద్యుత్తు పథకం గృహజ్యోతి హామీని నెరవేర్చే దాకా కట్టొద్దని సూచించారు. కరెంటు బిల్లులు అడిగే అధికారులకు ముఖ్యమంత్రి చెప్పిన మాటలను చూపించాలన్నారు. సోనియా గాంధీ బిల్లు కడుతుందని ఎన్నికల సమయంలో చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. కరెంటు బిల్లులను సోనియా గాంధీ ఇంటికి పంపాలన్నారు.

వివరాలు 2లో..

## బీఆర్‌ఎస్‌ను పాతిపెడత!



- వంద మీటర్ల గొయ్యి తీసి అందులో పెడ్తం..
- లోక్‌సభ ఎన్నికల్లో నిశానీ లేకుండా చేస్తాం
- మీరో మేమో ఎన్నికల్లో తేల్చుకుందాం రండి
- నేనేమీ అయ్య పేరు చెప్పుకుని మంత్రిని కాలే
- కార్యకర్తగా మొదలెట్టి 20 ఏళ్లలో సీఎంనైన
- పులిని మా కార్యకర్తలే చెట్టుకు వేలాడదీస్తరు
- ఓడినా బలుపు ఇంకా దిగలే.. ఇగ దింపుతం
- కేసీఆర్ పరిపాలన దశాబ్ద కాలపు పీడకల
- ఆ కుటుంబం చెర నుంచి విముక్తి కల్పించాం
- మూసీ అందాలను తిలకించేందుకు ప్రపంచ
- పర్యాటకులు హైదరాబాద్ వచ్చేలా చేస్తా
- బ్రిటన్ ప్రవాసుల సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 20 : వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎసను చిత్తుగా ఓడించి, వాళ్ల నిశానీయే లేకుండా వంద మీటర్ల గొయ్యి తీసి పాతి పెడతానంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి మీ నాయకత్వమా? మా నాయకత్వమా అన్నది వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోనే తేల్చుకుందాం రమ్మని బీఆర్‌ఎస్ ముఖ్యనేతలు కేటీఆర్, హరీశ్‌రావులకు సవాల్ విసిరారు. ఈ నెల 26న ఇంద్రవెల్లిలో మొదలు పెట్టి.. రాష్ట్రం నలుమాలలా సుడిగాలి పర్యటన చేయనున్నట్లు రేవంత్ వెల్లడించారు. శుక్రవారం రాత్రి ఆయన లండన్‌లోని ప్రవాస తెలంగాణ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఉద్వేగభరితంగా మాట్లాడారు. తన ప్రసంగంతో లోక్‌సభ ఎన్నికల శంఖాన్ని పూరించారు. అభివృద్ధి, సుపరిపాలన వైపు రాష్ట్రాన్ని నడిపించాలన్న ఆలోచనతో అందర్నీ సమన్వయం చేసుకుంటూ తాము ముందుకు వెళుతుంటే బీఆర్‌ఎస్ నేతలు ఓర్వలేక పోతున్నారని రేవంత్ మండిపడ్డారు. "అసెంబ్లీ సమావేశాలు మొదలు పెట్టిన రోజే.. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తరా అంటూ బిల్లా రంగాలు మాట్లాడుతున్నరు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నేతలను బొక్క బోర్లా పడేసి బొక్కలు ఇరగ్గొట్టినా వారికి బుద్ధి రాలేదు" అంటూ కేటీఆర్, హరీశ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. "పులి అంట. ఇంట్ల పండుకున్నదంట.. లేచి వస్తుందంట! నేను కూడా దాని కోసమే చూస్తున్న! బిడ్డా... మా దగ్గర బోను.. వల ఉన్నయి. రమ్మను చెట్టుకు వేలాడగడతరు. ఆ బాధ్యత మా కార్యకర్తలు తీసుకుంటరు. ఆ మాటలేంది? ఆ అహంకారమేందీ?

వివరాలు 2లో..


## బాబ్రీ మసీదును క్రమపద్ధతిలో లాగేసుకొన్నారు: ఒవైసీ

వివరాలు 2లో..



## ప్రభుత్వాన్ని కూల్చాల్సిన అవసరం మాకు లేదు

ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన అవసరం బీఆర్‌ఎస్ పార్టీకి లేదు.. ప్రజలు మాకు పదేళ్లు అధికారంలో ఉండేందుకు అవకాశమిచ్చారు..




ఇప్పుడు కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారు.. ప్రజల తీర్పును శిరసావహించి ప్రతిపక్షంలో ఉంటాం'.. అని ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్‌లో బీఆర్‌ఎస్

వివరాలు 2లో..

## మయన్మార్ సరిహద్దుల్లో కంచె

### స్వేచ్ఛా సంచారానికి త్వరలో ముగింపు పలుకుతాం కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా ప్రకటన



మయన్మార్ అంతర్యుద్ధంతో దేశంలోకి పెద్దయెత్తున శరణార్థులుగువాహటి, జనవరి 20: మయన్మార్‌లో సైనిక పాలకులు, తిరుగుబాటు దళాలకు మధ్య జరుగుతున్న అంతర్యుద్ధం భారత్‌పై ప్రభావం చూపుతున్నది. ఆ దేశానికి చెందిన వందలాది మంది సైనికులు పారిపోయి సరిహద్దు రాష్ట్రమైన మిజోరామ్‌కు వస్తున్నారు. ఈ నేపథ్యంలో దీన్ని కట్టడి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్న రాష్ట్ర సీఎం లాల్‌దుహెూమా అభ్యర్థనపై కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా స్పందించారు. సరిహద్దుల్లో స్వేచ్ఛా సంచారాన్ని నియంత్రిస్తూ బంగ్లాదేశ్ సరిహద్దుల మాదిరిగానే మయన్మార్ సరిహద్దులో కూడా త్వరలో కంచె వేస్తామని ప్రకటించారు.

వివరాలు 2లో..

## ఉగ్రమూకల బెదిరింపులు

### నిఘా వర్గాల అప్రమత్తం




న్యూఢిల్లీ, జనవరి 20: అమాయక ముస్లింలను చంపిన తర్వాత అయోధ్యలో రామ మందిరాన్ని పారంభిం చుకొంటున్నారంటూ పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ శుక్రవారంవివరాలు 2లో..

# బీఆర్ఎస్‌ను పాతిపెడత!

. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నేతలను బొక్క బోర్లా పడేసి బొక్కలు ఇరగ్గొట్టినా వారికి బుద్ధి రాలేదు" అంటూ కేటీఆర్, హరీశ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. "పులి అంట. ఇంట్ల పండుకున్నదంట.. లేచి వస్తుందంట! నేను కూడా దాని కోసమే చూస్తున్న! బిడ్డా... మా దగ్గర బోను.. వల ఉన్నయి. రమ్మను చెట్టుకు వేలాడగడతరు. ఆ బాధ్యత మా కార్యకర్తలు తీసుకుంటరు. ఆ మాటలేంది? ఆ అహంకారమేందీ? ఆ బలుపేంది? అధికార మదం ఇంకా దిగినట్లు లేదు. వచ్చే ఎన్నికల్లో ఆ బలుపును దించే పని కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటరు" అంటూ వ్యాఖ్యానించారు. తానేమీ ఆషామాషీగా సీఎం కాలేదని, సామాన్యరైతు కుటుంబంలో పుట్టానని, కార్యకర్తగా మొదలెట్టి ఇరవయ్యేళ్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాకు చేరుకున్నానని చెప్పారు. కేటీఆర్ లాగా తండ్రి పేరు చెప్పుకుని మంత్రి అయి, విలాసవంతమైన జీవితాన్ని గడిపేందుకు రాలేదన్నారు. రాష్ట్రాభివృద్ధినే మనసులో పెట్టుకుని తాము పని చేస్తున్నట్లు చెప్పారు.
తన పోటీ ఏపీ, తమిళనాడు, కర్ణాటక లాంటి పక్క రాష్ట్రాలతో కాదని రేవంత్ చెప్పారు. తన పోటీ ప్రపంచంతోనేనని స్పష్టం చేశారు. "ప్రపంచంతోనే పోటీ పడే హైదరాబాద్ నగరం, ఐటీ హబ్, ప్రపంచానికే వ్యాక్సిన్లు ఎగుమతి చేసే జినోమ్ వ్యాలీ, అంతర్జాతీయ విమానాశ్రయం, ఓఆర్ఆర్, ఐటీ పార్కు.. ఇంత సంపద పెట్టుకుని ప్రపంచంతోపోటీ పడటం తప్పా?" అంటూ ప్రశ్నించారు. అలాగే పక్క రాష్ట్రాలు అభివృద్ధి పథంలో నడుస్తుంటే అభినందించడంలోనూ తాను ముందుంటానన్నారు. రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న ఒక కుటుంబం చెర నుంచి తెలంగాణ తల్లికి విముక్తి కల్పించామని చెప్పారు. దశాబ్ద కాలపు పీడకలగా మారిన కేసీఆర్ పాలనను బంగాళాఖాతంలో విసిరేశామన్నారు. గడిచిన 20 ఏళ్లుగా ప్రతిపక్షంలో, ప్రజా సమస్యలపైన పోరాటం చేస్తూ వచ్చాను కాబట్టే ప్రజలు తెలంగాణ రాష్ట్ర సీఎంగా తనకు అవకాశం ఇచ్చారన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రవాసులను రేవంత్ కోరారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే పరిపాలనపైన దృష్టి పెట్టానని, రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకురావాలన్న లక్ష్యంతో అధికారుల బృందంతో దావోసకు వచ్చానని చెప్పారు. 48 గంటల్లో రూ.40వేల కోట్ల పెట్టుబడులు సాధించడం తమ ప్రభుత్వంపై అంతర్జాతీయ సంస్థలకు, పెట్టుబడిదారులకు కలిగిన విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. దేశ సరిహద్దు దాటిన తర్వాత రాజకీయాలు మాట్లాడకూడదని అనుకున్నానని, నాలుగు రోజులుగా తండ్రీ, కొడుకు, అల్లుడు కలిసి ప్రజా ప్రభుత్వంపైన చేస్తున్న దాడులు చూశాక రాజకీయాలు మాట్లాడక తప్పడం లేదన్నారు. కుటుంబం కోసం రాష్ట్రాన్ని ఫణంగా పెట్టి రూ.లక్షల కోట్లు దోపిడీ చేసిన వాళ్లు ఇప్పుడు అభివృద్ధి గురించి చర్చ జరగొద్దు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలకు వివరించొద్దంటూ అడ్డం పడుతున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని పాలించిన 16 మంది ముఖ్యమంత్రులు తెలంగాణ మీద పెట్టిన అప్పు రూ.72 వేల కోట్లయితే.. ఒకే ఒక్క కుటుంబం ఈ పదేళ్లలో రూ.7 లక్షల కోట్లు అప్పు చేసి.. ఆ దరిద్రాన్ని రాష్ట్రం నెత్తిన పెట్టిందన్నారు. ఆర్థిక సంక్షోభం నుంచి తెలంగాణను అభివృద్ధి పథం వైపు నడిపించాలన్న లక్ష్యంతోనే ముందుకు వెళుతున్నట్లు ప్రకటించారు.

### థేమ్స్‌తో పోటీ పడేలా మూసీ ప్రాజెక్టు

ఒకప్పుడు థేమ్స్ నది పరిసరాల్లో కలుషిత వాతావరణం ఉండేదని, ప్రజల సహకారంతోఈ నదిని పర్యాటక, వ్యాపార కేంద్రంగా బ్రిటన్ ప్రభుత్వం తీర్చిదిద్దిందని రేవంత్ ప్రస్తావించారు. తెలంగాణలో మూసీ నది కాలుష్యంతో మురికి కూపంగా మారిందని, థేమ్స్‌తో పోటీ పడేలా మూసీ ప్రాజెక్టు అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో బ్రిటన్ పర్యటనకు వచ్చానని వివరించారు. వచ్చే మూడేళ్లలో మూసీని థేమ్స్ నదిలా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ప్రపంచంలోని పర్యాటకులందరూ మూసీ నది అందాలను తిలకించడానికి హైదరాబాద్‌ను సందర్శించేలా చేస్తామని రేవంత్ చెప్పారు. గోల్కొండ, చార్మినార్, కుతుబ్‌షాహీ టూంబ్స్ వంటి చారిత్రక వారసత్వ సంపదను ప్రపంచానికి పరిచయం చేసే బాధ్యతను తీసుకుంటా మని ప్రకటించారు. హైదరాబాద్‌కు అంబాసిడర్లుగా మారాలని లండన్ ప్రవాసులను కోరారు. కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు 4వేల కిలోమీటర్ల మేరకు పాదయాత్ర చేసిన రాహుల్‌గాంధీ దేశ ప్రజల బాధలు విన్నారని, దాని ఫలితంగానే కర్ణాటక, తెలంగాణల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు వచ్చాయని గుర్తు చేశారు. కేంద్రంలోనూ కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. భాష, మతం, ప్రాంతం, ఆహారపుటలవాట్ల పేరిట దేశాన్ని చీల్చే ప్రయత్నం కొందరు చేస్తున్నారని, రాహుల్‌గాంధీ దేశాన్ని జోడించే ప్రయత్నంలో ఉన్నాన్నారు.

### బిగ్‌బెన్ సందర్శించిన రేవంత్

పర్యాటక అభివృద్ధి ద్వారా నగరంలో పేదల ఆదాయం పెంచడం, ఉపాధి కల్పించడం గురించి ఆలోచిస్తున్న సీఎం రేవంత్ శనివారం ఆ కోణంలోనే లండన్‌లో పలు స్మారక కేంద్రాలను, చారిత్రక కట్టడాలను సందర్శించారు. బిగ్‌బెన్, లండన్ ఐ, టవర్ బ్రిడ్జ్ ఎట్ ఆల్ కట్టడాలను తిలకించారు. ఆ దేశ పురోగతిలో పర్యాటక కేంద్రాల పాత్రను అడిగి తెలుసుకున్నారు. సీఎంతో పాటు సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ అమ్రపాలి తదితరులున్నారు.

## కరెంటు బిల్లులు కట్టొద్దు

కేటీఆర్ గుర్తు చేశారు. కరెంటు బిల్లులను సోనియా గాంధీ ఇంటికి పంపాలన్నారు. హైదరాబాద్‌లో ఉన్న ప్రతి ఒక్క మీటర్‌కి గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్తు అందించాలని డిమాండ్ చేశారు. గృహ జ్యోతి కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయాలని, కిరాయి ఇండ్లలో ఉండే వాళ్ళకి కూడా ఉచిత విద్యుత్తు ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో జరిగిన హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీజేపీ కలసిపోతాయని, రేవంత్‌రెడ్డి మరో ఏక్‌నాథ్ షిండేగా మారతారని చెప్పారు. ఆయన రక్తమంతా బీజేపీదేనని, తెలంగాణలో చోటా మోడీగా రేవంత్ మారారని అన్నారు వ్యాఖ్యానించారు. టీఆర్ఎసను వంద మీటర్ల లోపల బొంద పెట్టే సంగతి తర్వాత చూసుకోవచ్చుకానీ వంద రోజుల్లో నెరవెరుస్తామన్న హామీల సంగతి ఏమయ్యాయని కేటీఆర్ ప్రశ్నించారు.అహంకారంతో మాట్లాడిన రేవంత్ రెడ్డి లాంటి నాయకులను బీఆర్ఎస్ పార్టీ తన ప్రస్థానంలో చాలామందిని చూసిందని అన్నారు. 'మఖలో పుట్టి పుబ్బలోపోయే పార్టీగా బీఆర్ఎసను రేవంత్ వంటి వాళ్లు చాలామంది అన్నారు. అయినా రెండున్నర దశాబ్దాలపాటు పార్టీ నిలబడి చాలామందిని మట్టికరిపించింది" అని పేర్కొన్నారు. "తెలంగాణ జెండాను ఎందుకు బొంద పెడుతావ్ ... తెలంగాణ తెచ్చినందుకా తెలంగాణను డెవలప్ చేసినందుకా మీ దొంగ హామీలను ప్రశ్నిస్తునందుకా" అంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అదానీ గురించి అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఈ రోజు ఆయన కోసం వెంటపడుతున్నారని ఎద్దేవా చేశారు. స్విట్జర్లాండ్‌లో వారి మధ్య జరిగిన




ఒప్పందాలు, అసలు లోగుట్టును బయటపెట్టాలని డిమాండ్ చేశారు.డబుల్ ఇంజన్ అంటే అదానీ, ప్రధాని అన్న రేవంత్ ఇప్పుడు ట్రిపుల్ ఇంజన్‌గా మారారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కాదని 420 హామీలని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి ఒక్క హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేసేదాకా వెంటాడతామని కేటీఆర్ హెచ్చరించారు.

ఫ్రాడ్ కంపెనీతో 8 వేల కోట్ల ఒప్పందమా?

సీఎం రేవంత్ దావోసలో ఒప్పందం కుదుర్చుకున్న గోడి ఇండియా ఓ ఫ్రాడ్ కంపెనీ అని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ఆరోపించారు. శనివారం తెలంగాణభవన్‌లో పార్టీ నేత దాసోజు శ్రావణ్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ.. నష్టాల్లో ఉన్న గోడి ఇండియా సంస్థతో సీఎం రూ.8 వేల కోట్ల ఒప్పందాలు ఎలా కుదుర్చుకుంటారని, దీనిపై తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వాన్ని కూల్చాల్సిన అవసరం మాకు లేదు

0: 'ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన అవసరం బీఆర్ఎస్ పార్టీకి లేదు.. ప్రజలు మాకు పదేళ్లు అధికారంలో ఉండేందుకు అవకాశమిచ్చారు.. ఇప్పుడు కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారు.. ప్రజల తీర్పును శిరసావహించి ప్రతిపక్షంలో ఉంటాం'.. అని ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని, ఇక్కడ బీఆర్ఎస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని, కాంగ్రెస్ మూడోస్థానానికే పరిమితమవుతుందని గంగుల కమలాకర్ అన్నారు. శనివారం నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎలక్ట్రానిక్ మీడియాతో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తెలియదని అన్నారు. కరీంనగర్ ఎంపీగా పొన్నం ప్రభాకర్ గెలిచిన తర్వాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు తగ్గాయన్నారు. కరీంనగర్‌లో కాంగ్రెస్ సొంతంగా గెలిచింది లేదని, ఎమ్మెస్సార్ కూడా టీఆర్ఎస్ మద్దతుతోనే గెలిచారని చెప్పారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి పోరాడుతూ ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా పోషిస్తామని తెలిపారు. 1999లో చంద్రబాబు నెలరోజుల్లోనే ప్రజావ్యతిరేక విధానాలను అవలంబించడంతో ఆ ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికలపై పడిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరునుబట్టి ఎన్నికల్లో ప్రభావం ఉంటుందని చెప్పారు. బీఆర్ఎస్‌ను ఎవరూ చీల్చలేరని, తామంతా కలిసే కుటుంబంలాగా ఉంటామన్నారు.


## ఉగ్రమూకల బెదిరింపులు

### నిఘా వర్గాల అప్రమత్తం

న్యూఢిల్లీ, జనవరి 20: అమాయక ముస్లింలను చంపిన తర్వాత అయోధ్యలో రామ మందిరాన్ని ప్రారంభించుకొంటున్నారంటూ పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు గురుపత్వంత్ సింగ్ పన్నూకు చెందిన నిషేధిత ఉగ్ర సంస్థ ఎస్ఎఫ్‌జేతో సంబంధాలు ఉన్న ముగ్గురు వ్యక్తులను ఉత్తరప్రదేశ్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అయోధ్యలో అరెస్టు చేసింది. ఆయోధ్యలో విధ్వంసం సృష్టిస్తామని సిక్కు వేర్పాటువాది పన్నూ హెచ్చరించడంతో నిందితులు పన్నూ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నట్టు తెలిసిందని తెలిపాయి. ఈ నేపథ్యంలో అయోధ్యలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రస్తుతం అయోధ్యలో పరిస్థితి నియంత్రణలో ఉన్నదని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకొన్నట్టు నిఘా వర్గాలు వెల్లడించాయి.



## మయన్మార్ సరిహద్దుల్లో కంచె



మయన్మార్ అంతర్యుద్ధంతో దేశంలోకి పెద్దయెత్తున శరణార్థులు

గువాహటి, జనవరి 20: మయన్మార్‌లో సైనిక పాలకులు, తిరుగుబాటు దళాలకు మధ్య జరుగుతున్న అంతర్యుద్ధం భారత్‌పై ప్రభావం చూపుతున్నది. ఆ దేశానికి చెందిన వందలాది మంది సైనికులు పారిపోయి సరిహద్దు రాష్ట్రమైన మిజోరామ్‌కు వస్తున్నారు. ఈ నేపథ్యంలో దీన్ని కట్టడి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్న రాష్ట్ర సీఎం లాల్‌దుహోమా అభ్యర్థనపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పందించారు. సరిహద్దుల్లో స్వేచ్ఛా సంచారాన్ని నియంత్రిస్తూ బంగ్లాదేశ్ సరిహద్దుల మాదిరిగానే మయన్మార్ సరిహద్దులో కూడా త్వరలో కంచె వేస్తామని ప్రకటించారు.

%అస్సాంలోని గువాహటిలో శనివారం జరిగిన అస్సాం పోలీస్ కమాండోస్ పాసింగ్ ఔట్ పరేడ్ కార్యక్రమంలో అమిత్‌షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగ్లాదేశ్ సరిహద్దుల మాదిరిగానే మయన్మార్‌తో భారత్ సరిహద్దులను కూడా పరిరక్షిస్తామన్నారు. మయన్మార్‌తో చేసుకొన్న సరిహద్దుల్లో స్వేచ్ఛా సంచారానికి సంబంధించిన ఒప్పందం(ఎఫ్ఎంఆర్)పై పునఃపరిశీలన చేస్తామని, త్వరలో దానికి ముగింపు పలుకుతామని తెలిపారు. ప్రస్తుతం రెండు దేశాల మధ్య అమల్లో ఉన్న ఒప్పందం మేరకు భారత్-మయన్మార్ సరిహద్దుల్లోని 16 కిలోమీటర్ల పరిధిలో నివసించే ఇరుదేశాల ప్రజలు వీసా లేకుండా, ఎలాంటి భద్రతా తనిఖీలు లేకుండా ఒకరి భూభాగాల్లోకి మరొకరు వెళ్లేందుకు అవకాశం ఉన్నది.

సైనిక పాలకులు, తిరుగుబాటు దళాలకు మధ్య పోరు

మయన్మార్‌లో 2021లో సైన్యం ప్రభుత్వాన్ని కూల్చి పాలనా పగ్గాలు చేజిక్కించుకొన్నది. అయితే గత కొంత కాలంగా ప్రజాస్వామ్య అనుకూలవాదులతో కూడిన సాయుధ బృందాలు కూటములుగా సైనిక పాలనను ప్రతిఘటిస్తున్నాయి. ఈ క్రమంలో రెండు వర్గాల మధ్య ఘర్షణలతో మయన్మార్‌లో అంతర్యుద్ధం నెలకొన్నది. ఈ ఘర్షణల వల్ల ఇప్పటి వరకు దాదాపు 600 మంది సైనికులు సరిహద్దులు దాటి మన దేశంలోకి ప్రవేశించినట్టు సమాచారం. అంతర్యుద్ధం కారణంగా శరణార్థులు సరిహద్దుల గుండా పెద్దయెత్తున దేశంలోకి ప్రవేశిస్తుండటంపై భారత్ గత నెల తన ఆందోళనను మయన్మార్ పాలకుల దృష్టికి తీసుకెళ్లింది.

ఆపలేం.. కానీ వ్యతిరేకిస్తాం

మయన్మార్ సరిహద్దులో త్వరలో కంచె వేస్తామని, ఎఫ్ఎంఆర్ ఒప్పందాన్ని రద్దు చేస్తామన్న అమిత్‌షా ప్రకటనపై మిజోరం సీఎం లాల్‌దుహోమా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం కంచె వేయడాన్ని అడ్డుకొనే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, అయితే దీన్ని వ్యతిరేకిస్తామని పేర్కొన్నారు. మయన్మార్‌లోని చిన్ కమ్యూనిటీ ప్రజలతో మిజోలకు జాతిపరమైన సంబంధాలు ఉన్నాయని, కేంద్రం నిర్ణయాన్ని రెండు వైపులా నివసించే మిజో ప్రజలు ఆమోదించరని అన్నారు.

## బాబ్రీ మసీదును క్రమపద్ధతిలో లాగేసుకొన్నారు: ఒవైసీ



బెంగళూరు, జనవరి 20: అయోధ్య రామ జన్మభూమి ఆలయ ప్రాణప్రతిష్ఠ వృత్తాంతాన్ని ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ మరోసారి సవాల్ చేశారు. బాబ్రీ మసీదును ఒక క్రమ పద్ధతిలో స్వాధీనం చేసుకొన్నారని ఆరోపించారు. కర్ణాటకలోని కలబురగిలో శనివారం మీడియాతో మాట్లాడారు. విశ్వహిందూ పరిషత్ ఏర్పాటు సమయంలో ఆలయం లేదని పేర్కొన్నారు.

%బాబ్రీ మసీదును కూల్చకుంటే.. ఈ రోజున జరుగుతున్న వాటిని ముస్లింలు చూడాల్సి వచ్చేది కాదన్నారు. బాబ్రీ మసీదులో ముస్లింలు 500 ఏండ్లకు పైగా నమాజ్ చేశారని, యూపీ సీఎంగా జీబీ పంత్ ఉన్న సమయంలో మసీదులో విగ్రహాలను ఉంచారని పేర్కొన్నారు. అయోధ్య కలెక్టర్‌గా ఉన్న నాయర్ మసీదును మూసివేసి, అక్కడ పూజలు ప్రారంభించారని ఒవైసీ అన్నారు. రామ మందిరం గురించి మహాత్మాగాంధీ కూడా ఎప్పుడూ ప్రస్తావించలేదని, ఒక క్రమ పద్ధతిలో బాబ్రీ మసీదును భారతీయ ముస్లింల నుంచి లాగేసుకొన్నారని పేర్కొన్నారు.

# జిన్నారం మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాక

**జిన్నారం మండల బిఆర్ ఎస్ అధ్యక్షులు నాయకోటి రాజేష్**

పటాన్చెరు జనవరి 20 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)–బీఈరోజు జిన్నారం మండలంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జిన్నారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమలు చేసేందుకు విచ్చేయుచున్నారు అని బి ఆర్ ఎస్ పార్టీ జిన్నారం మండల అధ్యక్షులు నాయకోటి రాజేష్ తెలిపారు వివరాలకు వెళ్తేఉదయం 9:30 నిముషాలకు అందూర్ గ్రామపంచాయతీ పరిధిలోఉదయం 10:00 గంటలకు సొలక్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉదయం 10:30 నిమిషాలకు ఉట్ల గ్రామపంచాయతీ పరిధిలో ఉదయం 11:00 గంటలకు జిన్నారం గ్రామ పంచాయతీ పరిధిలో ఉదయం 11:30 నిమిషాలకు మాదారం గ్రామ పంచాయతీ పరిధిలో ఉదయం 12:00 గంటలకు గడ్డపోతరం గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమల లో పాల్గొనేందుకు విచ్చేయుచున్నారు అని మండల అధ్యక్షులు నాయకోటి రాజేష్ తెలిపారు కావున జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, సొసైటీ చైర్మన్ లు, సొసైటీ డైరెక్టర్లు, కో ఆప్షన్



సభ్యులు, గుడి చైర్మన్ లు, గుడి డైరెక్టర్లు, భిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు సభ్యులు, భిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు, భిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ సభ్యులు, భిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు, మీడియా మిత్రులు మరియు కార్యకర్తలు అందరూ హాజరు కాగలరు ప్రతి ఒక్కరూ హాజరు కాగలరని జిన్నారం మండల అధ్యక్షులు నాయకోటి రాజేష్ తెలపడం జరిగింది

# ఆజాద్ ఇంజనీరింగ్ లిమిటెడ్ కంపెనీ పై తగు చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్తులు ఆందోళన

**- ఉన్నత అధికారులకు వినతి పత్రం అందజేసిన పట్టించుకోని అధికారులు**

**- ఆజాద్ ఇంజనీరింగ్ లిమిటెడ్ కంపెనీ పై తగు చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్తులు ఆందోళన**

పటాన్చెరు జనవరి 20 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)–బీ సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల పరిధిలోని మంగంపేట్ గ్రామంలోని సర్వేనెంబర్ 55 లో పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిని ఆజాద్ ఇంజనీరింగ్ లిమిటెడ్ కంపెనీ వారు కూల్చివేయడం జరిగింది ఈ విషయంపై గ్రామస్తులంతా జిన్నారం తాసిల్దార్ కి పూర్తిగా వివరించి తెలిపి వినతి పత్రం అందజేసిన ఎటువంటి ప్రయోజనం లేదని మంగంపేట గ్రామస్తులు తెలపడం జరిగింది అదేవిధంగా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వెంటనే స్పందించి అధికారులు తక్షణమే మాకు న్యాయం జరపాలని వెంకటేశ్వర స్వామి దేవాలయం కూల్చివేసిన ఆజాద్ ఇంజనీరింగ్ లిమిటెడ్ కంపెనీ పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు



విన్నవించుకున్న ఇంతవరకు ఏ అధికారి రాలేదని వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని తక్షణమే చర్యలు తీసుకోవాలని మంగంపేట గ్రామస్తులు వారి ఆవేదన వ్యక్తం చేశారు మాకు న్యాయం జరిగే వరకూ ఎంత దూరమైనా వెళ్తామని వారు తెలపడం జరిగింది తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని వారికి విజ్ఞప్తి చేశారు.

# ఇన్కమ్ టాక్స్ గరిష్ట పరిమితి 10 లక్షలకు పెంచాలి..!

**- ఎస్టీయు ఉచిత ఇన్కమ్ టాక్స్ సేవలు వినియోగించుకోండి.**

నంద్యాల ప్రతినిధి. జనవరి 20. జనవాహిణి న్యూస్.

ఎస్టీయు నంద్యాల జిల్లా కార్యాలయంలో ఆర్థిక సంవత్సరం 2024–25 కు సంబందించిన ఉచిత ఆదాయ పన్ను మదింపు సేవలను ఎస్టీయు రాష్ట్ర సహాఅధ్యక్షుడు యెస్.చంద్రశేఖర్, మరియ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ.వి.గోపాలకృష్ణల ఆధ్వర్యంలో ప్రారంభించడమైనది. ఈ సందర్భంగా చంద్రశేఖర్,గోపాలకృష్ణ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇన్కమ్ ట్స్ లో మినహాయింపు పరిమితి పెంచక పోవడంతో సంవత్సర ఆదాయంలో రెండు నెలల జీతాలు టాక్స్ రూపంలో చెల్లించవలసి రావడం దురదృష్టం అన్నారు. కనుక ప్రభుత్వాలు స్పందించి పన్ను మినహాయింపు పరిమితి 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అజాం బేగ్, మౌలాలి మాట్లాడుతూ సంక్రాంతికి ఉపాధ్యాయులు మధ్యంతరభృతి గురించి ఎంతో ఆశగా ఎదురు చూశారు, కానీ ప్రభుత్వం కేవలం కమీషన్ వేసి మౌనంగా ఉండటం పట్ల ఉద్యోగులు సరియన సమయం కొరకు సంయమనం పాటిస్తున్నారు అన్నారు. విద్యాసంవత్సరం పూర్తి కావస్తున్నా పాఠశాల నిర్వహణ



గ్రాంట్లు, నాడు–నేడు కు గాను ప్రధానోపాధ్యాయులు స్వంతంగా చేసిన ఖర్చులు తిరిగి చెల్లించక పోవడం, ఉద్యోగులకు రావలసిన అన్ని రకాల బకాయిలు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోగా చెల్లించాలని లేక పోతే తగిన మూల్యం చెలించుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి పి.శివప్రసాద్,సీనియర్ నాయకులు,సుబ్బయ్య,గంగుల శ్రీనివాస రెడ్డి,సుబ్బారాయుడు, నరసింహా రావు,పురుషోత్తం రెడ్డి, ఎల్లసుబ్బయ్య,శ్రీనివాస రావు,ఖాదర్ వలి,ప్రసాద్ పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో బియ్యం వితరణ

పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)

రత్నపూర్ గ్రామ పంచాయతి పరిధి రాంనగర్ లో ఇటీవల అనారోగ్యంతో జక్కుల బాబు గారి తండ్రి జక్కుల ఐలయ్య గారి స్వర్గస్తులైనారు. వారు నిరుపేద కుటుంబం అని తన మిత్రులు లిలైన్స్ క్లబ్ ,సెంటినరీ కాలనీ %ు%సింగరేణి యువ బలగంలి టీంను సంప్రదించగా వెంటనే స్పందించి లి50 కిలోల రైస్ %ు% ఉయ్యాల కుమారస్వామి గౌడ్ 500/– , ఉడుత ఓదెలు 1000/– ఆర్థిక సహాయంవారి కుటుంబానికి అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోల్కురి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ పేదలకు సహాయం చేయడం లో ముందు ఉంటుందని విషయం తెలియగానే లిలిలయన్ %ణతీ%.శరణ్య గారు స్పందించి 25కేజీ రైస్‌లి మరియు సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులు 50మంది గ్రూప్ గా ఏర్పడి ప్రతినెలా ఒకరికి 100%తీం% చొప్పున జమ చేసి వచ్చిన మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు ఉపయోగించడం జరుగుతుందనీ అందులో భాగంగా లిసింగరేణి యువ బలగం టీం 25కేజీ రైస్‌లి ఇవ్వడం జరిగింది. ఉత్పత్తి సాధనతో పాటు రాబోయే రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలను విస్తరించడమే ధ్యేయంగా సింగరేణి యువబలగం పనిచేయడం అభినందనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి, సురేష్ మరియు సింగరేణి యువ బలగం టీం సభ్యులు బుడిగే క్రాంతి, మండ సురేష్, ఉయ్యాలా కుమార స్వామి,మేకల మారుతి ,ఉడత ఓదెలు,రెడ్డి భాస్కర్ ,ప్రశాంత్ లు పాల్గొన్నారు.



# సహాయంలో ముందున్న బీజేవైఎం నాయకులు పవన్ కుమార్

జనవాహిని న్యూస్( ప్రతినిధి) జనవరి 20



మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని శ్రీ ఆంజనేయస్వామి టెంపుల్ దగ్గర ఒక పశువుల కాపరి పశుగ్రాసం గడ్డివాము వేయగా అకస్మాత్తుగా గడ్డివాము చుట్టూ మంటలు చెలరేగడంతో సమయానికి అటువైపు వెళుతున్న బిజే వైఎం గ్రామ నాయకులు పవన్ కుమార్ అట్టి మంటలను తను ఆర్పటం జరిగింది అతన్ని? ఎలా జరిగిందని విచారించగా ఎలా జరిగిందో నాకు కూడా తెలియదు కాకపోతే గ్రామపంచాయతీ దగ్గర పని ఉండి వెళుతుంటే ఈ మంటలు చిల్లరేగడం చూశాను కాబట్టి నాకు ఏమైనా పరవాలేదు పశువుల గ్రాసం మంటల్లో కాలిపోతుంటే బాధ అనిపించి మంటలార్పడం జరిగింది అన్నారు అయితే పశువులపై మూగజీవాలపై ప్రేమ ఉన్న ఇతను సమాజానికి ఎంతో అవసరమని ఇలాంటివారు మరెన్నో సహకారాలు చేయాలని గ్రామస్తులు కోరుకున్నారు.

# బీజేపీ బలోపేతానికి పట్టణ కమిటీ ఏర్పాటు.



నంద్యాల ప్రతినిధి. జనవరి 20. జనవాహిణి న్యూస్.

స్థానిక నంద్యాల పట్టణంలో బీజేపి పార్టీ బలోపేతానికి పట్టణ కమిటీ ఏర్పాటు చేసినట్లు బీజేపి నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు. నంద్యాల బీజేపి కార్యాలయంలో జిల్లా బీజేపి అధ్యక్షురాలు బైరెడ్డి శబరి అధ్వర్యంలో పట్టణ కమిటీని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీ విజయానికి పట్టణ కమిటీ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే బూత్ కమిటీలు ఏర్పాటుచేసిన విషయాన్ని తెలిపారు. పట్టణ కమిటీలో ఉపేంద్ర నాథ్ రెడ్డి,కృష్ణమూర్తి,సాయి తో పాటు 20 మందిని కమిటీలో తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల బీజేపీ అధ్యక్షులు కసెట్టి చంద్ర శేఖర్, మాజీ కౌన్సిలర్ మేడా మురళీధర్, స్వాతి, శ్రీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గీతం యూనివర్సిటీని సందర్శించిన- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఎస్పీ రూపేష్



పటాన్చెరు జనవరి 20 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)–బీ రానున్న పార్లమెంట్ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం( 7) సెగ్మెంట్లకు అవసరమైన స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ హాళ్లను శనివారం పటాన్చెరు మండలం రుద్రారం వద్ద గల గీతంయూనివర్సిటీలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ నగేష్, డిఎస్పీ, డిప్యూటీ కలెక్టర్ మహిపాల్ రెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్ ,అందోల్ రెవిన్యూ డివిజనల్ అధికారులు, పటాన్చెరు తాసిల్దార్, ఆర్ అండ్ బి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళను చరబట్టిన వ్యక్తిపై కేసు

జనవాహిని న్యూస్ ( ప్రతినిధి) జనవరి 20

మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని సంగాయిపల్లి లోకేసు యొక్క ముఖ్య వివరములు ఏమనగా ఈరోజు సాయంత్రం 6 గంటలకు సంగాయపల్లి తండాకు చెందిన శ్రీమతి మీనా భాయ్ దరఖాస్తు ఇచ్చినారు ఏమనగా కాట్రావత్ రమేష్, నివాసము సంగాపల్లి గ్రామము గత కొద్ది రోజులుగా ఫిర్యాదురాలిని వెంబడిస్తూ ఉండేవాడు. ఈరోజు అనగా జనవరి 20 మధ్యాహ్నం రెండు గంటలకు ఆమె తన ఇంటి వద్ద ఉండగా కాట్రావత్ రమేష్ ఆమెను చిరాపట్టి లాగి అసభ్యకరంగా ప్రవర్తించినడని బూతు మాటలు కూడా తిట్టినాడని ఆమె అరవగా అక్కడి నుంచి పారిపోయినడని ఆమె పోలీస్ స్టేషన్లోదరఖాస్తు చేయగా రమేష్ పై కేసు నమోదు చేయనైనది.

# రాయలసీమ నిజదర్శన దీక్షను విజయవంతం చేయండి.

## - ఈ నెల 27న నంద్యాలలో రాయలసీమ సమస్యలపై దీక్ష.

నంద్యాల ప్రతినిధి. జనవరి 20. జనవాహిణి న్యూస్.

రాయలసీమ సాగునీటి సమస్యల పరిష్కార మార్గాలపై మనస్సు పెట్టి ఆలోచన చేయక,రాయలసీమ సమాజాన్ని మభ్యపరుస్తున్న పాలక,ప్రతి పక్షాలు చర్యలను సమాజం ముందుంచే లక్ష్యంతో "రాయలసీమ నిజదర్శన దీక్ష" ను చేపట్టామని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి,ఉప్పలపాటి బాలీశ్వరరెడ్డి అన్నారు. శనివారం నంద్యాల సమితి కార్యాలయంలో రాయలసీమ నిజదర్శన దీక్షకు సంబంధించి కరపత్రాలను సమితి నాయకులు ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వై.యన్.రెడ్డి మాట్లాడుతూ తుంగభద్ర,కృష్ణా నదులలో నీరు ప్రవహిస్తున్నా, రాయలసీమకు చట్టబద్ధమైన నీటి హక్కులున్న ప్రాజెక్టులు నీరు పొందలేకపోవడానికి గల కారణాలను విశ్లేషించి,తగిన కార్యాచరణ చేపట్టడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాల్సిన ఈ కార్యక్రమాలను విస్మరించి,రాయలసీమ ఎత్తిపోతల పూర్తి అయ్యేవరకు/గోదావరి జలాలు మళ్ళించేంత వరకు ఆగండని మభ్యపరిచే కార్యక్రమాలు పాలక, ప్రతిపక్ష పార్టీలు చేపట్టాయని ఆరోపించారు. రాయలసీమలో న్యాయ రాజధాని అంటూ ఒకరు, సీడ్ హబ్/ఉద్యానవన పంటల హబ్ అంటూ ఇంకొకరు రాయలసీమ వాసులను మభ్యపరచడం ఇకనైనా నిలిపివేసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం కల్పించిన హక్కుల సాధనకు కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు.



రాజ్యాంగం, బచావత్ ట్రిబ్యునల్, రాష్ట్ర విభజన చట్టం రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు కల్పించిన నీటి హక్కులకు తూట్లు పొడుస్తూ కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 6, 2023 న తీసుకొని వచ్చిన చీకటి చట్టం రద్దుకై పోరాడాలని పాలకులకు, రాజకీయ పార్టీలను కోరుతున్నామని అన్నారు. రాయలసీమ అభివృద్ధికి చెరువుల నిర్మాణం,పునరుద్ధరణ,పెన్నా నది పునరుజ్జీవనకు ప్రత్యేక సాగునీటి కమీషన్ ఏర్పాటుకు కృషి చేయాలని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేసారు. రాయలసీమ సాగునీటి వాస్తవ పరిస్థితికి అనుగుణంగా కార్యాచరణ చేపట్టాలని రాజకీయ పార్టీలకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. రాయలసీమ ప్రగతికై చేపట్టే రాయలసీమ నిజదర్శన దీక్ష లో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత ఎజియమ్ శివనాగిరెడ్డి,మహమ్మద్ పర్వేజ్,భాస్కర్ రెడ్డి,కొమ్మా శ్రీహరి, శివరామిరెడ్డి, పట్నం రాముడు, క్రిష్ణమోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ జూపల్లె గోపాల్ రెడ్డి, రాఘవేంద్రగౌడ్,షణ్ముఖరావు, సుదర్శన్,నిట్టూరు సుధాకర్ రావు పాల్గొన్నారు.

# సఖి అవగాహన సదస్సు



(జనవాహిని హుస్నాబాద్ ప్రతినిధి టీ. రాజేందర్)

హుస్నాబాద్ లోనీ మోడల్ స్కూల్ ( టి.ఎస్ ఎం.ఎస్) నందు జాతీయ బాలిక దినోత్సవ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాల్య వివాహాలు,బాలికల పై జరిగే అత్యాచారాలు లాంటి చట్టాలపై అవగాహన కలిగించడం కోసం ఈ యొక్క సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అన్నపూర్ణ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. మరియు భరోసా కేంద్రం నుండి ఆర్. హరిత రెడ్డి( సపోర్ట్ పర్సన్)కే సౌమ్య (లీగల్ సపోర్ట్ ఆఫీసర్) ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డెవలప్మెంట్ నుండి శ్రీమతి వాసవి ( డి. ఎం. సి) నాగరాజు (స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరరీ హబ్), సఖి ఆర్గనైజేషన్ నుండి మమత, భూమిక ఉమెన్స్ కలెక్టివ్ కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, శేషమ్మ స్వరూప లు పాల్గొని భరోసా సర్వీసెస్ చైల్డ్ మ్యారేజెస్ చైల్డ్ సెక్సువల్ ఇంపాక్ట్ ఆఫ్ సోషల్ మీడియా ఫోక్సో యాక్ట్ మొదలైన అంశాల పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.

# ఈ నెల 23న పరిగిలో జాబ్ మేళా...

## - జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి షేక్ అబ్దుస్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 20 (జనవాహిని న్యూస్):నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించించెందుకు గాను పరిగి పట్టణంలో ఈనెల 23 ( మంగళవారం) ఉదయం 10:00 గంటలకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ 50 కంపెనీలలో 5 వేల మంది నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు గాను పరిగి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెం. 1 లో ఈనెల 23న మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్ ఎస్ సి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, ఎంబీఏ, ఎంసీఏ, బి ఈ, బిటెక్ విద్యార్హతలు గల అభ్యర్థులు జాబ్ మేళాలో పాల్గొని తమ అర్హత మేరకు ఉపాధి పొందాలని ఆయన సూచించారు. వైద్య రంగం, మార్కెటింగ్, భవన నిర్మాణరంగం, రిటైల్, ఫైనాన్స్, అకౌంట్స్ ఇలాంటి ప్రైవేట్ రంగాలలో పరిశ్రమల యాజమాన్యాలు వారికి అవసరమైన సిబ్బందిని ఎంపిక చేసుకోనున్నారని ఆయన తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అధిక సంఖ్యలో జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆయన సూచించారు. ఇతర వివరాలకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ ను 9676047444, 9182477163, 6305197076 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

# డిజిటల్ విద్య ద్వారా బోధన తో పరిజ్ఞానం



పెద్దపల్లి:రామగిరి(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)

సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావుడిజిటల్ విద్య ద్వారా బోధన తో పరిజ్ఞానం పెరుగుతుందని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు.రామగిరి రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో లెర్నింగ్ ఇంటరాక్టివ్ ప్యానల్(డిజిటల్ పెద్ద టీవీ) ను శనివారం ఆమె ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేగోలపు సదానందం అధ్యక్షతన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశం జరగగా, ముఖ్య అతిథిగా సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు హాజరయ్యారు. పాఠశాల ప్రగతి, విద్యార్థుల అభ్యసనపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్ ప్రణాళికలను రూపొందించడం జరిగింది. బాల్య వివాహాల నిషేధంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన సృజనాత్మక కృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు ఇంటరాక్టివ్ లెర్నింగ్ ప్యానెల్ మంజూర్ అయ్యిందని సర్పంచ్ తెలిపారు. నూతన పాఠశాల యాజమాన్య కమిటీ ఎలక్షన్ కు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా పిల్లలకు బహుమతులు అందజేయుటకు కావలసిన రూ.5వేల నగదును అందించుటకు ముందుకు వచ్చిన శ్రీ విశ్వేశ్వర యూత్ అసోసియేషన్ సభ్యులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రతి గదిలో గోడ గడియారంను బిగిస్తామని సర్పంచ్ పల్లె ప్రతీమ పీవీరావు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్.ఎం.ఎస్ వైస్ చైర్మన్ కొమలత, ఎస్ఎండీసీ మెంబర్ పీవీరావు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ, ఎంపీఓ అధికారులతో సమీక్షా సమావేశం ఎంఎల్యే పాయం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాజనవహిణి ప్రతినిధి మణుగూరు శనివారం రోజున మణుగూరులోని ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎంపీడీవో, ఎంపీవో, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మండల్లాలోని గ్రామాల వారీగా పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి అధికారులతో మాట్లాడి ప్రతి పేదవాడికి అభివృద్ధి పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని సమస్య అని ఎవ్వరు వచ్చిన వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఎంపీఓ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమీక్ష



పెద్దపల్లి:రామగిరిబీ(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)

75వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై అర్జీ-3 జీ .ఎం శ్రీ ఎన్. సుధాకర రావు సంబంధిత అధికారులతో శనివారము జీ.ఎం కార్యాలయము నందు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జనవరి 26న నిర్వహించే 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణము నందు ఘనంగా నిర్వహించనునట్లు వారు తెలిపారు. మొదట జాతీయ జండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాల విద్యార్థులచే గౌరవ వందనం అనంతరం ఏరియా నుండి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమము అనంతరం పాఠశాల విధార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అర్జీ-3 జనరల్ మేనేజర్ శ్రీ ఎన్. సుధాకర రావు తెలిపారు. వేడుకలకు వచ్చే వారికి కావలసిన ఏర్పాట్లు



చేయాలని ఏరియా అధికారులకు సూచించారు. అలాగే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతమయ్యేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్. వో .టు. జీ ఎం డి.బైద్య, ఏరియా ఇంజినీర్ పీ. ఎలీషా, ఫైనాన్స్ ఏ.జీ.ఎం పీ.శ్రీనివాసులు, ఏరియా సర్వే అధికారి జైనుల్ల బద్దిన్, ప్రాజెక్ట్ అధికారి కే.రాజేందర్, సివిల్ డీ జీ ఎం పద్మ రాజు, డీ జీ ఎం ఐ ఈ డీ కే.చంద్ర శేఖర్, పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి, పర్యావరణ అధికారి రాజారెడ్డి, సీనియర్ ఎస్టేట్స్ అధికారి కే.ఐలయ్య ఏరియా సెక్యూరిటీ అధికారి ఈ.లక్ష్మినారాయణ లతో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆస్పత్రిలో ఔట్ పేషెంట్స్ కు చికిత్స అందించాలి

## - జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 20 (జనవాహిని న్యూస్):

నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వాసుపత్రిలో బయటి రోగులకు సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి సూచించారు.శనివారం వికారాబాద్ లో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ప్రభుత్వ ఆసుపత్రిని క్షేత్రస్థాయిలో సందర్శించి కాంట్రాక్టర్, అధికారులతో పనులపై కలెక్టర్ ఆరా తీశారు. వారం రోజుల్లోగా బయటి రోగులకు సేవలు అందించే దిశగా ఏర్పాట్లను సమకూర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ముందుగా గ్రౌండ్ ఫ్లోర్ లో రోగులకు సేవలు అందించేందుకు సదుపాయాల సమకూరుస్తూనే , మిగతా పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ పనులను వెంటనే పూర్తి చేసి ఆసుపత్రిలో రోగులకు సేవలు అందించే విధంగా



అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు.
కలెక్టర్ తో పాటు వికారాబాద్ మండల తహసిల్దార్ లక్ష్మీనారాయణ, వైద్య సిబ్బంది ఉన్నారు.

# మణుగూరు రైల్వే స్టేషన్ అభివృద్ధికి మావంతు కృషి చేస్తాం

## - మణుగూరు రైల్వే అధికారికి స్టేషన్ అభివృద్ధి కమిటీలో నామినేటెడ్ పత్రాలు అందజేత లింగంపల్లి రమేష్...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి** మణుగూరు రైల్వే స్టేషన్ అధికారిని కలవడం జరిగినదివారిని కలిసి భారతీయ జనతా పార్టీ మణుగూరు రైల్వే స్టేషన్ అభివృద్ధి కమిటీలో నామినేటెడ్ అయినా మణుగూరు పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్. మణుగూరు మండల అధ్యక్షులు కుంజా రామకృష్ణ. జిల్లా కార్యదర్శి ముత్యాల వెంకటేశ్వరరావు. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సరస్వతి. నామినేటెడ్ అయినా పత్రాలు మణుగూరు రైల్వే అధికారికి అందజేయడం జరిగినదిఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూరైల్వేకు సంబంధించిన అభివృద్ధి పనులలో మేము ముందుండి ప్రయాణికులకు కావలసిన అన్ని సౌకర్యాలు అందే విధంగా చూసుకుంటామని అదేవిధంగా గతంలో మణుగూరుకొచ్చిన అన్ని రైళ్లను తీసుకువచ్చే విధంగా కృషి చేస్తామని ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రైల్వే వారితో మాట్లాడి అన్ని సమస్యలను పరిష్కరిస్తామని రైల్వే ప్రయాణికులకు తెలియజేస్తున్నాం అదేవిధంగా మా సేవలను గుర్తించిన భారతీయ జనతా పార్టీ జిల్లా రాష్ట్ర నాయకత్వానికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాము నాకు ఇచ్చిన బాధ్యత పట్ల పార్టీ పట్ల పూర్తి విశ్వాసంతోని వినయ విధేయతలతో మా వంతు బాధ్యత నిర్వహించడంలో ముందుంటామని ఈ సందర్భంగా మణుగూరు ప్రజానీకానికి తెలియజేయడం జరిగింది.

# దశదిన కర్మలకు హాజరైన విజయ్ గాంధీ




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాజనవహిణి ప్రతినిధి**

అశ్వాపురం మండలం ఎలకలగూడెం గ్రామపరిధిలోని ఆత్మీయులు సుపరిచితులు బురక పోతయ్య ఇటీవల పరమపదించి. నేడు వారి దశదినకర్మల సందర్భంగా హాజరై వారి చిత్రపటానికి పూలమలవేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కాక.రాములు, చాప.ముత్తయ్, కొమరం.సాయి, కాక.గాంధీ, లక్ష్మణ్, మడకం సులోచన, సున్నం రామకృష్ణ, కల్లేటి రామకృష్ణ, వేనిక రోయిాత్, నాగేంద్రబాబు, పర్శిక తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన పరిగి ఎమ్మెల్యే





**జన వాహిని న్యూస్ రిపోర్టర్ జనవరి 20**

మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మరియు గండీడ్ మండలాలలో పరిగి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే గండీడు మండలంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు తరువాత నవ తెలంగాణ క్యాలెండర్ ఓపెన్ చేశారు అనంతరం మహ్మదాబాద్ మండలంలో ని ప్రభుత్వ పాఠశాలలో టిఆర్టియు టీఎస్ ఉపాధ్యాయుల క్యాలెండర్ ఆవిష్కరించినారు సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పలు పథకాలు పక్కాగా సాధిస్తామని ప్రభుత్వానికి ప్రజలకు చాలా దగ్గర సంబంధాలు ఉన్నాయని ఎప్పుడు కూడా గిరిజన ఎస్టీ, ఎస్సీ బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతిగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం 40% ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం 60% డబ్బులు ఇస్తుంది ఇది చెంచులు దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని వారు ఆరోగ్యంగా ఉండాలని సరైన తిండి బట్టలు కట్టుకోవాల నే ఉద్దేశం తో మా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అంతేగాక ఉపాధ్యాయులు విద్యార్థులను ఒక చక్కని బాటలో నడిపించాలనే ఉద్దేశంతో వారు శ్రమతో కూడుకున్న బోధన చేస్తారు కాబట్టి ఉపాధ్యాయులను ఎప్పుడు కూడా మరువలేమని దేశ ప్రగతి కోసం ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులను చక్కటి విద్యా బోధన నేర్పించి ముందుకు తీసుకుపోయే వారే ఉపాధ్యాయులని పొగడ్తలతో ముంచేతినారు తదనంతరం మన తెలంగాణ



క్యాలెండర్ ని ఆవిష్కరించినారు ముఖ్యంగా మహిళల ఆత్మగౌరవం కోసం ప్రభుత్వ స్థలంలో టాయిలెట్లు నిర్మించాలని విద్యార్థినిల ఎస్సీ ఎస్టీ హాస్టల్లో ఏమైనా సదుపాయాలు లేకుంటే మాకు తెలియజేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఇట్టి కార్యక్రమానికి మండల ఎంఈఓ వెంకటయ్య ఎంపీడీవో శంకర్ నాయక్ మండలాల ఎమ్మార్వోలు వివిధ అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ ఎంపీపీ మరియు మాజీ డిసిసిబి చైర్మన్ రెడ్డి మాజీ ఎంపీటీసీలు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఆయా శాఖల అధికారులు స్కూల్ యాజమాన్య హెచ్ఎం రాజు నాయక్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు పాల్గొనడం జరిగింది.

# ఇల్లందు నుండి రాములోరి చెంతకు టీజెఎస్ నాయకుల పాదయాత్ర



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి**

తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ విజయసాఫల్యం పొందిన సందర్భంగా రేవంత్ రెడ్డి ఏనుముల ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టడం అలాగే ఇల్లందు శాసనసభ్యులుగా కోరం కనకయ్య ఎన్నికైన సందర్భంగా ఇల్లందు నుండి భద్రాచలం శ్రీ సీతారాముల పాదాలచెంతకు మొక్కుబడి పాదయాత్రకు శ్రీకారంచుట్టిన తెలంగాణ జనసమితి టటీజెఎస్ ఊ నాయకులు గుండేటి శివ వారి బృందానికి ఆత్మీయ స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించిన బట్టా విజయ్ గాంధీ యువసైన్యం సభ్యులు జింకలగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ షరీఫ్ లు తదితరులు పాల్గొన్నారు...

# ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి

## నేడు కూడా ఓటర్ నమోదు కోసం స్పెషల్ డ్రైవ్

## జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 20 (జన వాహిని న్యూస్)**:ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా బూతు స్థాయి అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు.జనవరి 20, 21 తేదీలలో నిర్వహించే ప్రత్యేక ఓటురు నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం సంగం లక్ష్మీబాయి ఉన్నత పాఠశాలల ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. ఓటరు నమోదు, ఓటర్ ఐడి కార్డులో చేర్పులు, మార్పులపై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని బిఎల్ఓ లకు కలెక్టర్ సూచించారు. ఓటరుగా రెండుసార్లు నమోదు అయినట్లయితే వాటిని పరిశీలించాలని అదేవిధంగా 20 సంవత్సరాలు దాటిన వ్యక్తులు ఓటరుగా నమోదు చేసుకుంటున్నట్లు అయితే వాటిని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ధ్రువీకరించాలని కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలో తొలగింపులు, దిద్దుబాట్లకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆన్లైన్ లో ద్వారా వస్తున్న దరఖాస్తులపై కలెక్టర్ బిఎల్ఓ లను అడిగి తెలుసుకున్నారు.
కలెక్టర్ తో పాటు వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# జోరుగా సాగుతున్న అక్రమ గ్యాస్ దందా

## - సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను ఓ ఏజెన్సీ కమర్షియల్ కోసం వినియోగం..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి**

మణుగూరు"సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు పేదలకు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తుంటే జోరుగా సాగుతున్న అక్రమ గ్యాస్ దందా అధికారులను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. గ్యాస్ సిలిండర్ల అక్రమ వ్యాపారం రోజురోజుకు విచ్చలవిడిగా పెరిపోతుంది. పేదలు గృహ అవసరాలకు ఉపయోగించే సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను ఓ ఏజెన్సీ కమర్షియల్ కోసం వినియోగిస్తున్నారు. పట్టపగలే రోడ్ల మీద ఉన్న వెల్డింగ్ షాపులు, హెూటళ్లు, మార్కెట్ దుకాణాలే సప్లై చేస్తున్నారు. సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు పక్కదారి పడుతున్న అధికారులు అటు వైపు చూడకపోవడం ఆశ్చర్యమేస్తుంది. అప్పుడప్పుడు అధికారులు తనిఖీ చేసి సిలిండర్లను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసిన ఓ ఏజెన్సీ సంస్థ తీరు మారడం లేదు. ఈ సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల దందా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో జరుగుతోంది."

**" గ్యాస్ దందా మూడు పువ్వులు,ఆరు కాయలు.. "**

మణుగూరులో రోజురోజుకు అక్రమ గ్యాస్ దందా మూడు పువ్వులు, ఆరు కాయలు అన్న చందంగా నడుస్తోంది. ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఓ ఏజెన్సీ సంస్థ సబ్సిడీ గ్యాస్ సిలిండర్లపై లక్షల రూపాయలను పోగు చేసుకుంటోంది. ఏటా గ్యాస్ అక్రమ దందా పెరుగుతుందే తప్ప తగ్గడం లేదని పలువురు అంటున్నారు. ఒక్క మణుగూరు మండలమే కాకుండా అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాలు తదితర ప్రాంతాల వరకు కూడా తరలిపోతున్నాయని విమర్శలు వినపడుతున్నాయి. సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు పక్కదారి పడుతున్న నేపథ్యంలో దాడులు నిర్వహించి అక్రమంగా నిర్వహిస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేయాల్సిన సంబంధిత అధికారులే ముఖం చాటువేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిత్యం సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు వెల్డింగ్ షాపులు,




హెూటళ్లు, మార్కెట్ దుకాణాలకు పోతున్న అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజానీకం అంటున్నారు.

**" ఏడాదికి పన్నెండు సిలిండర్లు.. "**

ప్రతి వినియోగదారునికి ఏడాదికి పది నుంచి పన్నెండు సిలిండర్లు ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తోంది. సిలిండర్పై వినియోగదారుడికి వచ్చే రాయితీ సొమ్మును ప్రభుత్వం నేరుగా వినియోగదారుని బ్యాంకు ఖాతాలో జమ చేస్తుంది. ఆధార్ వల్ల రాయితీ గ్యాస్ సిలిండర్ల అక్రమ వ్యాపారం అరికట్టవచ్చని ప్రభుత్వ భావించినా, దానిలోని లోపాలను వెతికి ఓ ఏజెన్సీ సంస్థ లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటుంది.దీన్ని ఆసరాగా చేసుకొని అక్రమ గ్యాస్ దందా కొనసాగిస్తున్నది. గృహావసరాలకు ఉపయోగించే సిలిండర్లు విచ్చల విడిగా హెూటళ్లు, టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్లలో కనపడటం గమనార్హం. ఒక పక్క సమయానికి గ్యాస్ ఇవ్వడం లేదని పేదలు ఓ ఏజెన్సీ వద్ద మొరపెట్టుకుంటే,మరోపక్క అదే గ్యాస్ను చిన్న సిలిండర్లలో రీఫిల్లింగ్ చేసి సొమ్ము చేసుకుంటున్నారు. పెద్ద సిలిండర్ నుంచి చిన్న చిన్న సిలిండర్లలో రీఫిల్లింగ్ చేసి బయట అధిక ధరలకు అమ్ముకుంటున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఓ ఏజెన్సీ చేస్తున్న అక్రమ గ్యాస్ దందా పై చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు కోరుకొంటున్నారు.

# హుస్నాబాద్ 17 వ వార్డ్ లో స్వచ్ తీర్థ్ కార్యక్రమం







**(జానవాహిని హుస్నాబాద్ తౌటు దిలీప్ ) :-** హుస్నాబాద్ పట్టణంలో 17వ వార్డులోని శివాలయం గుడి వద్ద కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పురపాలక సంఘ ఆధ్వర్యంలో "స్వచ్ తీర్థ్"అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పురపాలక సంఘ చైర్పర్సన్ శ్రీమతి ఆకుల రజిత వెంకన్న హాజరు కావడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో చైర్పర్సన్ పురపాలక సంఘ పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, పల అధికారులు మరియు మున్సిపల్ సిబ్బందితో కలిసి దేవాలయం లోపల, దేవాలయం చుట్టూ పక్కల ఉన్న పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. చైర్పర్సన్ మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో ఉన్న ప్రజలందరూ దేవాలయలను పరిశుభ్రంగా ఉంచాలని, దేవాలయాలకు ప్లాస్టిక్ కవర్లను తీసుకురాకూడదని, దేవాలయాల్లో కూడా తడి చెత్త పొడి చెత్త వేరు చేయాలని, ఇంటింటికి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని, హుస్నాబాద్ పట్టణాన్ని స్వచ్ఛ హుస్నాబాద్ గా మార్చాలని, హుస్నాబాద్ ను స్వచ్ఛతలో ముందు ఉంచాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ ఐలేని అనిత రెడ్డి , కమిషనర్ రాజశేఖర్ , కౌన్సిలర్స్ నళిని దేవి , రమాదేవి , స్వర్ణలత , భాగ్య రెడ్డి , లావణ్య , పద్మ , వేణు ,శ్రీనివాస్ , గోవిందు రవి ,దొడ్డి శ్రీనివాస్ , గుళ్ళ రాజు, కల్పన , సరోజన , రత్నమాల , వల్లపు రాజు, రమేష్ ,బొజ్జ హరీష్ , సుప్రజ , కోఆప్షన్ సభ్యులు అయుబ్ ,శంకర్ రెడ్డి ,శ్రీలత,లలిత, మున్సిపల్ అధికారులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ దాడులు...108 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం...







**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 20 (జనవాహిని న్యూస్):**

వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ ఎన్ కోటిరెడ్డి ఐపిఎస్ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ మరియు బృందం కొడంగల్ మరియు దౌల్తాబాద్ పోలీస్ లు కలిసి కొడంగల్ మండలంలోని కస్తూరి పల్లి గ్రామం శివారు లో మరియు దౌల్తాబాద్ మండలంలోని అంత్వార్, గుముడల్ గ్రామాలలో ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉన్నాయని పక్కా సమాచారంతో దాడులు నిర్వహించగా మూడు చోట్లా సుమారు 108 క్వింటాల్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొని సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ గణపతి కి సమక్షంలో పంచానామా నిర్వహించి ఆయా పోలీస్ స్టేషన్ ల నందు కేసు నమోదు చేయడం జరిగింది.

# ఖరీఫ్ సిఎంఆర్ రైస్ కొనుగోలు టార్గెట్ పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 20 (జనవాహిని న్యూస్):** ఖరీఫ్ కు సంబంధించిన సిఎంఆర్ రైస్ టార్గెట్ వారం రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు.శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఖరీఫ్ కు సంబంధించిన సీఎంఆర్ టార్గెట్ పై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాకు నిర్దేశించిన టార్గెట్ కు కనుగుణంగా ఖరీఫ్ టార్గెట్లను పూర్తిచేసి అందజేయలన్నారు. జిల్లాలోని రైస్ మిల్లర్స్ కలిసికట్టుగా, అందరూ ఒకరిని ఒకరు కలుపుకుంటూ టార్గెట్ ను అధిగమించేందుకు ప్రత్యేక చొరవ చూపాలి అని కలెక్టర్ సూచించారు. రైస్ మిల్లర్లు అందరూ జిల్లాను యూనిట్ గా తీసుకొని పనిచేయాలని తెలిపారు. మిల్లర్లు తమ టార్గెట్ ను పూర్తి చేయనట్లయితే చర్యలు తప్పవని అన్నారు. పౌరసరఫరాల అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా పనులు చేపట్టాలన్నారు. రైస్ మిల్లర్లు, అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించినట్లయితే రైతులకు లాభసాటిగా ఉంటుందని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులకు లాభం జరిగే క్రమంలో జిల్లా యంత్రాంగం తమ సహకారం కచ్చితంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా పౌరసరఫరాలాధికారి రాజేశ్వర్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలేశ్వర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం మంత్రి పొంగులేటి

**వరంగల్ జిల్లా జనవాహిని ప్రతినిధి**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అభివృద్ధి పనులపై నియోజకవర్గాల వారీగా చర్చ జరిగింది. గత ప్రభుత్వంలో చేపట్టిన ప్రాజెక్టులపై చర్చించమని. గత ప్రభుత్వ హామీలు వాటి స్టేటస్ పై అధికారులతో సమీక్ష చేశాము నిర్వహిస్తామని. ఇరిగేషన్ పై ప్రధానంగా దృష్టి సారించాము. డబుల్ బెడ్రూం స్కీమ్ సంబంధించి భారీగా బిల్స్ పెండింగ్ ఉన్నాయి. మిషన్ భగీరథ, ఇరిగేషన్ ప్రాజెక్టులను ఎలా పూర్తి చేయాలో అధికారులతో చర్చించాము. ప్రజలకు ఏం కావాలో తెలుసుకోవడానికి ప్రజాపాలన దరఖాస్తులు తీసుకున్నాం. వాటి ఆధారంగా సంక్షేమ పథకాలు అందిస్తాము. 75 కోట్ల నిధులు మేడారం జాతర కోసం కేటాయించాముమరో 35 కోట్లు నిధులు విడుదల చేస్తాం. స్వంత లాభం కోసం గత ప్రభుత్వం చేపట్టిన పనుల కొనసాగింపుపై నిర్ణయం తీసుకుంటాం. రాబోయే బడ్జెట్ లో వరంగల్ జిల్లాకి ఏం కావాలో పొందుపరుస్తాము. గత ప్రభుత్వంలో 59 జీవో ద్వారా ఆక్రమించుకున్న భూములను పేదలకు ఇస్తాం.




ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు ఏంకావాలో వాటి సాధనకు పనిచేస్తాం. కాళోజీ కళా క్షేత్రం పదేళ్ళయినా గత ప్రభుత్వం పూర్తి చేయలేదు. మేము సాధ్యమైనంత త్వరలో కాళోజీ క్షేత్రాన్ని పూర్తి చేస్తాము. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లను పూర్తి చేసిఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం. ప్రభుత్వ భూమి ఒక్క గజం కూడా వదలము. ఎవ్వరు ఆక్రమించిన వెనక్కి తీసుకుంటాము.

# ప్రతి ఇంటికి శ్రీరాముని అక్షింతలు



**జలవాహిని న్యూస్ ప్రతినిధి జనవరి 20**

మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని చిన్నయిపల్లి గ్రామపంచాయతీలో గ్రామ హనుమాన్ భజన మండలి యువకులు గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట కొరకు ఆచరించే పద్ధతులను ఆచరించాలి అని చెప్పుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అంటున్నారు ప్రతి ఒక్కరికి శ్రీరాముని అక్షింతలు అందజేయడం కూడా జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ యువకులు పాల్గొనడం జరిగింది.

# కలరింగ్ అండ్ హార్డ్ వర్కింగ్ కాంపిటీషన్

**జాతీయ స్థాయిలో ఉత్తమ బహుమతులు.**

**లిఅంతర్జాతీయ స్థాయిలో అర్హతలు.**

**మోంటెస్సరి ఎడ్యుకేషన్ హుస్నాబాద్.**





**(జనవాహిని హుస్నాబాద్ ప్రతినిధి టీ రాజేందర్)**

కలరింగ్ అండ్ హార్డ్ వర్కింగ్ కాంపిటీషన్ లో భాగంగా హుస్నాబాద్ లో గత నెల 15/సెప్టెంబర్ 2023 న నిర్వహించిన రంగోత్సవ్ సెలబ్రేషన్ ఆర్గనైజేషన్, జాతీయంగా ఈ యొక్క కాంపిటీషన్ నిర్వహించారు. మహారాష్ట్రమరియు ముంబై రాష్ట్రాలలో నిర్వహించిన పోటీల్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ (మాంటిసోరి ఎడ్యుకేషన్ )యొక్క విద్యార్థిని విద్యార్థులు పాల్గొనీ సత్తా చాటారు.ఈ యొక్క పోటీల్లో పాల్గొనిఉత్తమ బహుమతులు కూడా పొందారు. గత నెల పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన కలరింగ్ అండ్ హార్డ్ వర్కింగ్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు ఈ రోజు బహుమతులు అందజేశారు.మాంటెసరి ఎడ్యుకేషన్ నుండి అంతర్జాతీయ పోటీల్లో కూడా మా విద్యార్థులు అర్హత పొందారని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ (మోంటెస్సోరిఎడ్యుకేషన్) హెడ్మాస్టర్ అబ్దుల్ మన్నన్ గారు తెలిపారు.

# నేరాల తగ్గింపు.. జరిగిన నేరాలను ఛేదించడంలో సెంట్రల్ క్రైమ్ అధికారులు కీలకపాత్ర పోషించాలి....

**- జిల్లా ఎస్పీ కోటిరెడ్డి**





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 20 (జనవాహిని న్యూస్):** జిల్లాలో నేరాలు తగ్గుటలో,జరిగిన నేరాలను వెంటనే చేధించుటలో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ అధికారుల ముఖ్య పాత్ర పోషించాలి అని జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి అన్నారు సంవత్సర తనికిల్లో భాగంగా జిల్లా ఎస్పీ సిసిఎస్ అధికారులతో సమావేశం అయ్యి , సిసిఎస్ కు సంబందించిన పలు రికార్డ్స్ ను పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఎస్పీ మాట్లాడుతూ సిసిఎస్ అధికారులు జిల్లా లో జరిగే క్రైమ్ పైన అవగాహన కల్గి ఉండాలి,నేరస్థులపైనా పకడ్బంధిగా నిఘా పెట్టాలి, జిల్లాలో జరిగిన క్రైమ్ ను చేధించుటలో ముఖ్య భూమిక పోషిస్తూ, జిల్లా పోలీస్ అధికారులకు కేసులలో మెళుకువలు తెలియజేయాలి.పదే పదే నేరాలకు పాల్పడే నేరస్థులపైనా రికార్డు లు నమోదు చేసి వారికి కౌన్సిలింగ్ లు ఏర్పాటు చేయాలి అని ఎస్పీ తెలిపినారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి , సిసిఎస్ ఇన్స్పెక్టర్ లు బల్వంతయ్య బాలస్వామి , డిసిఆర్బి ఇన్స్పెక్టర్ వెంకటేశం గారు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇంగ్లండ్ తో టెస్టు సిరీస్ కు రింకూ సింగ్ ఎంపిక



రింకూ సింగ్ కూడా ఇంగ్లిష్ జట్టుతో ఆడేందుకు సిద్ధమయ్యాడు. ఇషాన్ కిషన్‌ను మినహాయించి, రింకూను జట్టులో చేర్చిన బీసీసీఐ.. ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగే మ్యాచ్‌కు ఇండియా ఏ జట్టును ప్రకటించింది. జనవరి 25 నుంచి హైదరాబాద్‌లో భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య తొలి టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌తో ఇప్పటికే ఇండియా ఏ, ఇంగ్లండ్ లయన్స్ మధ్య అనధికారిక టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభమైంది. తొలి మ్యాచ్ జనవరి 17న అహ్మదాబాద్‌లో ప్రారంభమైంది. ఈ సిరీస్‌లో మరో 2 మ్యాచ్‌లు జరగాల్సి ఉండగా, బీసీసీఐ జట్టును ప్రకటించింది.%దీజజ×% పురుషుల సీనియర్ సెలక్షన్ కమిటీ జనవరి 19, శుక్రవారం సిరీస్‌లోని రెండవ, మూడవ మ్యాచ్‌ల కోసం జట్టును ప్రకటించింది. ఈ రెండు మ్యాచ్‌లకు అభిమన్యు ఈశ్వరన్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. అయితే, ఈ సిరీస్‌లో కొద్ది మంది ఆటగాళ్లు మాత్రమే ప్రవేశించారు. ఇందులో అత్యంత ప్రాచుర్యం పొందిన పేరు రింకూ సింగ్. టీమ్ ఇండియా ఈ వర్ధమాన తుఫాన్ బ్యాట్స్‌మెన్ మూడో మ్యాచ్‌కి ఎంపికయ్యాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో తన అద్భుతమైన ప్రదర్శన తర్వాత, రింకూ ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ జట్టు తరపున రంజీ ట్రోఫీ మ్యాచ్‌లు ఆడుతున్నాడు. ఈ టీమ్‌లో రింకూతో పాటు వాషింగ్టన్ సుందర్, తిలక్ వర్మ కూడా చోటు దక్కించుకున్నారు. సుందర్, తిలక్ రెండు మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటారు. అర్షదీప్ సింగ్, యష్ దయాల్ కూడా ఎంపికయ్యారు. టెస్టు సిరీస్‌కు ధృవ్ జురైల్, కేఎస్ భరత్‌లు టీమ్‌ఇండియాలో చేరనున్నందున వికెట్‌కీపర్లు కుమార్ కుశాగ్రా, ఉపేంద్ర యాదవ్‌లను జట్టులోకి తీసుకున్నారు. రెండో మ్యాచ్ జనవరి 24 నుంచి, మూడో మ్యాచ్ ఫిబ్రవరి 1 నుంచి ప్రారంభం కానుంది. క్రికెట్ నుంచి విరామం తీసుకున్న ఇషాన్ కిషన్ ఈ సిరీస్‌లోనూ ఆడడం లేదు. గత నెలలో దక్షిణాఫ్రికా పర్యటనలో మానసిక అలసట కారణంగా కిషన్ టెస్టు సిరీస్ నుంచి వైదొలిగాడు. అప్పటి నుంచి అతను టీమ్ ఇండియాకు దూరమయ్యాడు. ఆఫ్ఘనిస్థాన్ సిరీస్‌కు ముందు, కోచ్ రాహుల్ ద్రవిడ్, ఇషాన్ ఎంపికకు అందుబాటులో లేదని చెప్పుకొచ్చాడు. కిషన్ దేశవాళీ క్రికెట్ ఆడాలని ద్రవిడ్ సూచించాడు. కానీ, ఇషాన్ వరుసగా రెండు రంజీ మ్యాచ్‌లకు హాజరుకాలేదు. ఇప్పుడు ఇండియా ఏ జట్టుకు కూడా ఎంపిక కాలేదు.రెండో మ్యాచ్‌కి భారత ఏ జట్టు: అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), సాయి సుదర్శన్, రజత్ పటీదార్, సర్ఫరాజ్ ఖాన్, తిలక్ వర్మ, కుమార్ కుశాగ్రా, వాషింగ్టన్ సుందర్, సౌరభ్ కుమార్, అర్షదీప్ సింగ్, తుషార్ దేశ్‌పాండే, విద్వాత్ కవీరప్ప, ఉపేంద్ర యాదవ్, యశ్ దయాల్. మూడో మ్యాచ్‌కి భారత ఎ జట్టు: అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), సాయి సుదర్శన్, రజత్ పటీదార్, తిలక్ వర్మ, రింకు సింగ్, కుమార్ కుశాగ్రా, వాషింగ్టన్ సుందర్, షామ్స్ ములానీ, అర్ష్‌దీప్ సింగ్, తుషార్ దేశ్‌పాండే, విద్వాత్ కావీరప్ప, ఉపేంద్ర యాదవ్, యాష్ దయాల్ దయాళ్.

# SPORT NEWS

## భారత్-ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌కు రంగం సిద్ధం

భారత క్రికెట్ జట్టు 2024 సంవత్సరాన్ని విజయాలతో ప్రారంభించింది. దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌ను సమం చేసిన భారత జట్టు.. అఫ్గానిస్థాన్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసి సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. ఆ తర్వాత రోహిత్ సేన తదుపరి సిరీస్‌కు సిద్ధమైంది. భారత్ తన తదుపరి సిరీస్‌ని ఇంగ్లండ్‌తో ఆడనుంది. భారత క్రికెట్ జట్టు తమ తదుపరి సిరీస్‌ను ఇంగ్లండ్‌తో ఆడనుంది. ఇది ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్.భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్టు మ్యాచ్‌లు జరగనున్నాయి. మొదటి మ్యాచ్ జనవరి 25-29 వరకు, రెండవ మ్యాచ్ ఫిబ్రవరి 2-6 వరకు, మూడవ మ్యాచ్ ఫిబ్రవరి వరకు. 15-19, నాల్గవ టెస్ట్ ఫిబ్రవరి 23-27, చివరి ఐదవ మ్యాచ్ మార్చి 7-11 వరకు నిర్వహించనున్నారు.భారత్ వర్సెస్ ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ హైదరాబాద్ వేదికగా జరగనుంది. రెండో మ్యాచ్ విశాఖపట్నంలో, మూడో మ్యాచ్ రాజ్‌కోట్‌లో, నాలుగో మ్యాచ్ రాంచీలో, ఐదో మ్యాచ్ ధర్మశాలలో జరుగుతాయి. జియో యాప్‌లో భారత్-ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్ లైవ్ స్ట్రీమ్ అందుబాటులో ఉంటుంది. స్పోర్ట్స్ 18 నెట్‌వర్క్‌లో కూడా మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించవచ్చు. భారత్ వర్సెస్ ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లోని మొత్తం ఐదు మ్యాచ్‌లు ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతాయి.

తొలి రెండు టెస్టులకు భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), కెఎస్ భరత్ (వికెట్ కీపర్), ధృవ్ జురెల్ (వికెట్ కీపర్), ఆర్ అశ్విన్, ఆర్ జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్, జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), అవేష్ ఖాన్.



# షోయబ్ మాలిక్ మూడో పెళ్లిపై ఓ రేంజ్ లో ఆడుకుంటున్న నెటిజన్స్

పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షోయబ్ మాలిక్ ముచ్చట మూడో పెండ్లి చేసుకున్నాడు. కొన్నాళ్లుగా భార్య సానియా మీర్జాకు దూరంగా ఉంటున్న అతడు.. పాక్‌కు చెందిన నటి సనా జావెద్‌ను పెళ్లి చేసుకున్నాడు. తమ పెండ్లి వేడుక ఫొటోలను షోయబ్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా, పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షోయబ్ మాలిక్ మధ్య విడాకుల వార్తల మంట ఇంకా చల్లారనే లేదు. షోయబ్ మాలిక్ మూడవ పెళ్లి ఫోటోలు సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టించాయి. పాకిస్థాన్ నటి సనా జావేద్‌ను హఠాత్తుగా పెళ్లి చేసుకుని అందరినీ ఆశ్చర్యపరిచాడు. అయితే, ఫోటోలు వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో చూసిన ప్రజలు.. మొదట్లో నమ్మలేకపోయారు. ఆ ఫోటోలు నకిలీవి అని భావించారు.. వార్తలు రావడంతో అందరూ ఆశ్చర్యపోయారు. సానియా మీర్జా, షోయబ్ మాలిక్ 12 ఏప్రిల్ 2010న వివాహం చేసుకున్నారు. దీనిపై అప్పట్లో తీవ్ర దుమారం రేగింది. సానియా పాకిస్థానీని పెళ్లాడిందన్న దుమారం రేపుతోంది. షోయబ్ మాలిక్ పెళ్లి వార్త తెలిసిన వెంటనే ట్విట్టర్‌లో జనం గుమిగూడారు. యూజర్లు రకరకాల కామెంట్స్ తో నెటిజన్స్ షోయబ్ మాలిక్ ను ఆడేసుకుంటున్నారు. వారిలో నెటిజన్ 'షోయబ్ మాలిక్ మళ్లీ పెళ్లి చేసుకున్నాడు. లీ, కానీ బాబర్ ఆజం ఇప్పటికీ ఒంటరిగా తిరుగుతున్నాడంటూ రాసుకొచ్చాడు.

# ఇంగ్లండ్ జట్టులో అన్‌క్యాప్డ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ చోటు




అనుభవజ్ఞుడైన జాక్ లీచ్ భారత పర్యటనకు వచ్చే ఇంగ్లండ్ జట్టుకు ప్రధాన స్పిన్నర్‌గా వ్యవహరించనున్నాడు. అదే సమయంలో, 20 ఏళ్ల అన్‌క్యాప్డ్ ఆఫ్ స్పిన్నర్ షోయబ్ బషీర్‌పై కూడా ఓ కన్నేసి ఉంచనున్నట్లు మాంటీ పనేసర్ చెప్పుకొచ్చాడు. మాంటీ పనేసర్ 2012లో భారత్‌లో టెస్ట్ సిరీస్‌ను 2-1తో గెలుచుకున్న ఇంగ్లీష్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. జనవరి 26 నుంచి హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది.భారత్‌తో జరిగే ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లండ్ 16 మంది సభ్యులతో కూడిన జట్టులో అన్‌క్యాప్డ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ చోటు దక్కించుకున్నాడు. షోయబ్ బషీర్ ఈ ఏడాది జూన్‌లో 19 సంవత్సరాల వయస్సులో తన ఫస్ట్-క్లాస్ అరంగేట్రం చేశాడు. చెమ్స్‌ఫోర్డ్‌లో సర్ అలెస్టర్ కుక్‌తో అగ్ని పరీక్షను ఎదుర్కొన్నాడు. సోమర్‌సెట్‌కు తొలిరోజు వికెట్లు పడనప్పటికీ, అతని నియంత్రణ, స్వభావం ఇంగ్లండ్ స్కౌట్స్‌తో సహా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అంచెలంచెలుగా వచ్చిన అవకాశాలతో చాలాసార్లు తానేంటో నిరూపించుకున్నాడు.

# రంజీలో వరుసగా 2వ సెంచరీ బాదిన తిలక్ వర్మ

సిక్కింతో జరిగిన ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు తరుపున 4వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ తిలక్ వర్మ 111 బంతులు ఎదుర్కొని 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 103 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో పేలవ ఫాంతో టీమిండియా నుంచి ఔటైన ఈ హైదరాబాదీ వరుసగా రెండు సెంచరీలతో మరలా ఫాంలోకి వచ్చాడు. ప్రస్తుతం జరుగుతున్న రంజీ ట్రోఫీ 2024 సీజన్‌లో హైదరాబాద్ జట్టుకు నాయకత్వం వహిస్తున్న ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ తిలక్ వర్మ ఈ ఎడిషన్‌లో వరుసగా రెండో సెంచరీని సాధించాడు. ఈ ఏడాది రంజీ ట్రోఫీలో భాగంగా హైదరాబాద్ జట్టు సిక్కింతో మూడో మ్యాచ్ ఆడుతోంది. ఈ మ్యాచ్‌లో సిక్కిం జట్టు తమ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 79 పరుగులకే ఆలౌటైంది. దీంతో తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన హైదరాబాద్ జట్టు 463 పరుగులకు ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. సిక్కింతో జరిగిన ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు తరుపున 4వ నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ తిలక్ వర్మ 111 బంతులు ఎదుర్కొని 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 103 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతనితో పాటు, తన్మయ్ అగర్వాల్ కూడా హైదరాబాద్ తరపున 137 పరుగుల అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడగా, రాహుల్ సింగ్ 83 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. తద్వారా సిక్కింపై తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా భారీ ఆధిక్యాన్ని కొనసాగించింది.రంజీలో తిలక్ వర్మ ప్రదర్శన గురించి మాట్లాడితే, ఈ సీజన్‌లోని మొదటి మ్యాచ్‌లో అంటే నాగాలాండ్‌పై తిలక్ 100 పరుగుల అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన టీ20 సిరీస్‌కు భారత జట్టులో భాగంగా తిలక్ రెండో రంజీ మ్యాచ్ ఆడలేకపోయాడు.ప్రస్తుతం రంజీల్లో సెంచరీ బాదిన తిలక్ వర్మ.. భారత టీ20 జట్టులో మిడిల్ ఆర్డర్ లో నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. కానీ, అఫ్గానిస్థాన్‌తో జరిగిన 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో అతని బ్యాట్ ప్రదర్శన ఆశించిన స్థాయిలో రాణించలేదు. దీంతో అతడిని జట్టు నుంచి తప్పించారు. ఈ సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 సిరీస్‌లో కూడా తిలక్ చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయడంలో విఫలమయ్యాడు. ఇలా ఈ రెండు బ్యాక్ టు బ్యాక్ సెంచరీలు టీమ్ ఇండియాలో పేలవ ఫామ్ తో సతమతమవుతున్న తిలక్ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు...





జనవాహిణి
ప్రతిక్షణం ప్రజలపక్షం

## నాని సినిమా డిస్ట్రిబ్యూషన్ హక్కులు పొందిన దిల్ రాజు

నాని నటిస్తున్న 'సరిపోదా శనివారం' షూటింగ్ జరుగుతోంది. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ప్రియాంక మోహన్ కథానాయికగా నటిస్తోంది. ఇందులో ప్రముఖ తమిళ నటుడు ఎస్ జె సూర్య విలన్ పాత్రలో కనపడతారు. డీవీవీ దానయ్య దీనికి నిర్మాత. శనివారంనాడు ఈ సినిమా గురించి ఒక ముఖ్యమైన వార్త ఈరోజు విడుదల చేశారు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు, అతని సోదరుడు శిరీష్ నిర్మాణ సంస్థ అయిన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ 'సరిపోదా శనివారం' సినిమా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల డిస్ట్రిబ్యూషన్ హక్కులు తీసుకున్నట్టుగా సామజిక మాధ్యమం వేదికగా ప్రకటించింది. శనివారం కావటంతో ఈ సినిమా టైటిల్ కూడా అలాగే ఉండటంతో ఈరోజు ఈ ప్రకటన రావటం ఆసక్తికరం. ఇలా సినిమా నిర్మాణంలో ఉండగానే థియేటర్ హక్కులు కొనుక్కోవటం పరిశ్రమలో ఒక చర్చగా నడుస్తోంది. ఈ సినిమా మీద ఇప్పటికే క్రేజ్ ఉన్నప్పటికీ, దిల్ రాజు ఇలా థియేటర్ హక్కులు తీసుకోవటంతో మరింత ఆసక్తికరం పెరిగింది అని అంటున్నారు. ఇది ఒక యాక్షన్ సినిమాగా తెరకెక్కనుంది అని కూడా తెలుస్తోంది.


# పెళ్లి చేసుకోబోతున్న సొనారికా

సొనారిక భడోరియా 'మహాదేవ్' అనే పౌరాణిక సీరియల్ లో శివుడు భార్య పార్వతి పాత్రలో కనిపించి టీవీ ప్రేక్షకులకు ఎంతో సుపరిచితం అయింది. ప్రతి ఇంట్లోనూ ఆమె పేరు తెలియని వారుండరు అంటే అతిశయోక్తి కాదు, ఎందుకంటే ఆ పౌరాణిక సీరియల్ అంతగా విజయం సాధించింది. ఆ తరువాత సొనారిక తెలుగు సినిమా ప్రేక్షకులకి కూడా పరిచయం అయింది. మంచు విష్ణు, రాజ్ తరుణ్ నటించిన 'ఈడో రకం ఆడో రకం' సినిమాలో సొనారిక ఒక కథానాయకురాలిగా నటించింది. అంతకు ముందు నాగ శౌర్య కథానాయకుడిగా నటించిన 'జాదూగాడు' సినిమాతో కథానాయకురాలిగా తెలుగు తెరకి పరిచయం అయింది. బెల్లంకొండ శ్రీనివాస్ కథానాయకుడిగా నటించిన 'స్పీడున్నోడు' సినిమాలో కూడా కథానాయకు రాలిగా నటించింది. కానీ ఆ తరువాత ఎందుకో ఆమెకి తెలుగులో అంతగా అవకాశాలు రాలేదు, మళ్ళీ ముంబై వెళ్ళిపోయింది. 2022లో సోనారిక తన ప్రియుడు, వ్యాపారవేత్త అయిన వికాస్ తో నిశ్చితార్థం చేసుకుంది, కానీ వివాహం ఎప్పుడు చేసుకుంటుంది అనే విషయం మాత్రం అప్పుడు చెప్పలేదు. అయితే ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం, ఆమె తన వివాహం ఫిబ్రవరి 18న చేసుకోబోతున్నట్టుగా తెలుస్తోంది. అప్పుడెప్పుడో నిశ్చితార్థం చేసుకున్న సోనారిక పెళ్లి ఇప్పుడు చేసుకోవాలని అనుకోవడం ఆసక్తికరం. అయితే వాళ్ళిద్దరి సామాజిక మాధ్యమాల్లో ఈ ఇద్దరూ కలిసి వున్న ఫోటోలు చాలానే పోస్ట్ చేస్తున్నారు. కుటుంబ సభ్యులు కోరిక మేరకి ఈ ఇద్దరూ ఇక వివాహం బంధంలోకి అడుగుపెట్టాలని భావించినట్టుగా తెలుస్తోంది. అందుకే ఫిబ్రవరిలో పెళ్లి ముహూర్తం ఖరారు చేసుకున్నట్టుగా తెలుస్తోంది. ఫిబ్రవరి 18న రాజస్తాన్‌లో ఈ వివాహం జరగనుందని, దీనికి దగ్గర బంధుమిత్రులు, సన్నిహితులు మాత్రమే హాజరువతారని సమాచారం. రాజస్తాన్ లోని రణతంబోర్‌లోని సవాయ్ మాధోపూర్‌లో ఘనంగా వీరి వివాహ వేడుక జరగనుందని అంటున్నారు. అధికారికంగా మాత్రం సమాచారం ఇవ్వాల్సి ఉందని తెలుస్తోంది. 2022 మే 19న తనకు కాబోయే భర్త వికాస్ తన చేతికి రింగ్ తొడిగిన ఫొటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది. ఆ పోస్ట్‌లో అతడికి బర్త్‌డే విషెస్ చెబుతూ తనకు కాబోయే భర్త అని ఆమె అనటం విశేషం. వీళ్లిద్దరూ చాలాకాలం పాటు డేటింగ్ లో వున్నారని వీరిద్దరి సన్నిహితులు చెపుతూ వుంటారు.

# విజయ్ సరసన తృప్తి దిమ్రి ?

లైగర్ డిజాస్టర్ తర్వాత రౌడీ హీరో విజయ్ దేవరకొండ ఓ సాలిడ్ సక్సెస్ కోసం ఎంతగానో ప్రయత్నిస్తున్నాడు. గత ఏడాది వచ్చిన 'ఖుషి' ఆ రేంజ్ సక్సెస్ ని అందించలేకపోయింది. ఫ్యామిలీ లవ్ ఎంట్టంల్గ÷నర్ గా రూపొందిన ఈ చిత్రం బాక్స్ ఆఫీస్ వద్ద ఫరవాలేదనిపించింది. కానీ రౌడీ హీరో నుండి ఫ్యాన్స్ మాత్రం బ్లాక్ బస్టర్ ఆశిస్తున్నారు. అందుకే ఈసారి పవర్ఫుల్ పోలీస్ పాత్రతో ప్రేక్షకులు ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. విజయ్ దేవరకొండ ప్రస్తుతం రెండు సినిమాలకు కమిట్ అయ్యాడు. అందులో జెర్సీ మూవీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్ట్ ఒకటి. ఇందులో విజయ్ దేవరకొండ కానిస్టేబుల్ పాత్రలో కనిపించనున్నాడు. ఇక ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన శ్రీ లీలను హీరోయిన్గా తీసుకున్నారు. ఎప్పుడో మొదలవ్వాల్సిన ఈ మూవీ షూటింగ్ శ్రీ లీల వల్లే ఆలస్యం అయ్యింది. శ్రీలీలా వరుస సినిమా షూటింగ్స్ తో బిజీగా ఉండడంతో ఈ ప్రాజెక్టు కోసం డేట్స్ కేటాయించలేకపోయింది. దాంతో ఈ ప్రాజెక్టు సెట్స్ పైకి వెళ్లకుండా వాయిదా పడుతూ వచ్చింది. ఈ క్రమంలోనే విజయ్ దేవరకొండ సినిమా నుంచి శ్రీలీల తప్పుకుందని, తన ప్లేస్‌లో రష్మిక మందనని తీసుకున్నారని ఆ మధ్య వార్తలు వచ్చాయి. కానీ అందులో ఎలాంటి వాస్తవం లేదని మూవీ టీం క్లారిటీ ఇచ్చింది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ ప్రాజెక్టు నుంచి నిజంగానే శ్రీలీలా తప్పుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆమె స్థానంలో యానిమల్ మూవీలో సెకండ్ హీరోయిన్ గా నటించిన బాలీవుడ్ బ్యూటీ తృప్తి దిమ్రి తో పాటూ 'సప్త సాగరాలు దాటి' హీరోయిన్ రుక్మిణి వసంత్ లను మూవీ టీం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. యానిమల్ మూవీలో కనిపించింది కాసేపే ఆయన తన గ్లామర్ ట్రీట్ తో కుర్రకారును విపరీతంగా ఆకట్టుకుంది తృప్తి దిమ్రి. ఈ సినిమా తర్వాత సోషల్ మీడియాలో నేషనల్ క్రష్ గా మారిన ఈ ముద్దుగుమ్మని ఇప్పుడు హీరోయిన్ గా తీసుకునే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈమెతో పాటు 'సప్త సాగరాలు దాటి' సినిమాలో తన న్యాచురల్ యాక్టింగ్ తో ఆకట్టుకున్న రుక్మిణి వసంత్ ను కూడా మరో ఆప్షన్ గా పెట్టుకున్నారట. మరి ఈ ఇద్దరిలో విజయ్ దేవరకొండ సరసన ఎవరు నటిస్తారనేది త్వరలోనే తెలియనుంది. కాగా మార్చిలో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలుకానున్నట్లు సమాచారం. ఇక ప్రస్తుతం విజయ్ దేవరకొండ పరశురామ్ దర్శకత్వంలో నటిస్తున్న 'ఫ్యామిలీ స్టార్' షూటింగ్ చివరి దశలో ఉంది. గీత గోవిందం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనా నెలకొన్నాయి. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.






## విదేశాల్లో హనుమాన్ భారీ కలెక్షన్లు

తెలుగు సినిమాకి విదేశీ మార్కెట్ ఇప్పుడు చాలా కీలకం అయింది. ముఖ్యంగా అమెరికాలో వున్న తెలుగు ప్రేక్షకులు తెలుగు సినిమాలని విపరీతంగా ప్రోత్సహిస్తారు. అందులోకి ఆ సినిమా బాగుంటే, ఇక ఆ సినిమాకి కాసుల వర్షమే కురుస్తుంది అక్కడ. సంక్రాంతి పండగకి తెలుగు సినిమాలు నాలుగు విడుదలయితే, అందులో చిన్న సినిమా అయిన 'హనుమాన్' సంచలనం సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించిన ఈ సినిమా లో తేజ సజ్జ కథానాయకుడు, నిరంజన్ రెడ్డి నిర్మాత.

ఈ సినిమా ఇప్పుడు ఇంకో చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకు విడుదలైన తెలుగు సినిమాలలో ఈ చిన్న సినిమా అయిన 'హనుమాన్' ఎక్కువ కలెక్షన్స్ చేసిన మొదటి ఐదు సినిమాల్లో ఒకటిగా చేరింది. ఇది మొత్తం చలన చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకు విడుదలైన సినిమాలన్నిట్లో ఐదో సినిమాగా నిలిచింది అంటే, ఈ 'హనుమాన్' ఒక చరిత్ర సృష్టిస్తోంది అనే చెప్పాలి. మొదటి నాలుగు సినిమాలు పెద్ద నటులు, పెద్ద దర్శకులు, పెద్ద బ్జడెట్ సినిమాలు కావటం, వారితో పోలిస్తే పోలిస్తే 'హనుమాన్' లాంటి చిన్న సినిమా వాటి పక్కన ఉండటం నిజంగా ఒక అద్భుతమే అని చెప్పాలి. విదేశీ మార్కెట్ లో బాక్స్ ఆఫీస్ దగ్గర ఎక్కువ కలెక్షన్స్ పొందిన మొదటి నాలుగు సినిమాలు వరసగా బాహుబలి 2, ఆర్ఆర్ఆర్, సలార్, బాహుబలి 1 కావటం విశేషం. ఇప్పుడు ఐదో సినిమాగా 'హనుమాన్' చేరటం ఒక చరిత్ర, అద్భుతం. ఈ సినిమా ఇంకా నడుస్తోంది, ఇంకా ఎక్కువ కలెక్టు చేసే అవకాశాం కూడా వుంది.

## దేవరతో పోటీ పడనున్న అక్షయ్ సినిమా

బాలీవుడ్ నటుడు అక్షయ్‌కుమార్ , టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బడే మియాన్ చోటే మియాన్' .ఈ సినిమాకు అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వం వహిస్తుండగా.. మానుషి చిల్లర్, సోనాక్షి సిన్హా కథనాయికలుగా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన ఫస్ట్ గ్లింప్స్ ఆకట్టుకుంటుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్‌తో పాటు రిలీజ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాను రంజాన్ కానుకగా ఏప్రిల్ 10న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దీనితో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ గన్స్ పట్టుకోని ఫుల్ యాక్షన్ మోడ్‌లో కనిపిస్తున్నారు. ఇక ఈ సినిమా టీజర్‌ను రిపబ్లిక్ కానుకగా జనవరి 24న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అయితే మరోవైపు రంజాన్ కానుకగా టాలీవుడ్ నుంచి మరో పాన్ ఇండియా సినిమా రిలీజ్ కాబోతుంది. టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ నటిస్తున్న దేవర చిత్రం ఏప్రిల్ 5న విడుదల కానుంది. దీంతో ఈ రెండు సినిమాల మధ్య ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.

